
ఎలగందల్ టైమ్స్
ప్రతి అక్షరం ప్రజల కోసం..
సంపుటి: 02
సంచిక: 87
తెలుగు దినపత్రిక | కరీంనగర్ | శనివారం 07 సెప్టెంబర్ 2024 | పేజీలు 7




# భగ్గుమన్న బల్దియా

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో గురువారం చోటు చేసుకున్న చిన్న వివాదం చిలికి చిలికి గాలివానగా మారి తారాస్థాయికి చేరుకున్నది. కాంగ్రెస్ నేత మెండి చంద్రశేఖర్ ను శుక్రవారం తెల్లవారుజామున పోలీసులు అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించగా.. కమిషనర్ పట్ల దురుసుగా ప్రవర్తించడాన్ని నిరసిస్తూ మున్సిపల్ ఉద్యోగులు మున్సిపల్ కార్యాలయం ఎదుట నల్లబ్యాడ్జీలు ధరించి ఆందోళనకు దిగారు. ఐఏఎస్ అధికారి అయిన మున్సిపల్ కమిషనర్ చాహల్ బాజ్ పేయి పట్ల కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ భర్త మార్షల్ వ్యవహరించిన తీరు ఇప్పుడు నగరంలో చర్చనీయాంశంగా మారింది.

- కరీంనగర్, ఎలగందల్ టైమ్స్

- కలకలం రేపిన వాగ్వాదం
- కార్పొరేటర్ భర్త అరెస్టు, రిమాండ్
- కమిషనర్‌కు మద్దతుగా ఉద్యోగుల ధర్నా
- మేయర్ వల్లేనని కార్పొరేటర్ శ్రీలత ధ్వజం

6




## ఏం జరిగింది...?

తన డివిజన్‌కు సంబంధించిన ఒక సమస్యపై టౌన్ ప్లానింగ్ అధికారి తేజస్విని వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ మాజీ కార్పొరేటర్, ప్రస్తుత కార్పొరేటర్ మెండి చంద్రశేఖర్ గురువారం సాయంత్రం కార్యాలయంలో గొడవకు దిగారు. కావాలనే తమ ఫైల్ ను పెండింగ్ లో పెట్టారంటూ ఆగ్రహం వ్యక్తం చేయడంతో ఇరువురి మధ్య వాగ్వాదం జరిగింది. దీంతో మార్షల్ ఆ ఫైల్ ను తీసుకొని కమిషనర్ ఛాంబర్ వరకు చేరుకోగా .. అప్పటికే టీపీఎస్ తేజస్విని కమిషనర్ దృష్టికి తీసుకువెళ్ళారు. దీంతో మార్షల్ ఛాంబర్ లోకి అడుగుపెట్టి పరిస్థితి వివరించే క్రమంలోనే కమిషనర్ అసహనానికి లోనై ఆగ్రహం వ్యక్తం చేశారని తెలుస్తోంది. దీంతో మరింత అవమానంగా భావించిన మార్షల్ ఫిర్యాదు చేయడానికి వస్తే కూడా స్పందించకపోగా తన పట్ల అనుచితంగా ఆగ్రహం వ్యక్తం చేయడాన్ని ప్రశ్నిస్తూ గట్టిగా కేకలు పెట్టారు. చివరకు మార్షల్ ఛాంబర్ నుంచి వెళ్ళిపోగా కమిషనర్ చాహల్ బాజ్ పేయి పరిస్థితిని కలెక్టర్ పమేలా సత్పతికి వివరించగా.. అక్కడ నుంచి ఏసీపీ కార్యాల యం వెళ్ళి కాంగ్రెస్ నేత మార్షల్ పై ఫిర్యాదు చేశారు. అయితే రాత్రి వరకు కూడా ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయకపోవడంతో అధికార పార్టీ నేత అయి నందున వివాదం రాత్రికి రాత్రి సద్దుమణిగిపోతుందని అందరూ భావించారు. అయితే శుక్రవారం తెల్లవారే సరికి పోలీసులు మార్షల్ ను అదుపులో కి తీసుకొన్నారని ప్రచారం మొదలైంది. అనంతరం సీఐ సరిలాల్ కూడా మున్సిపల్ కార్యాలయానికి వెళ్ళి విచారణ జరిపి కమిషనర్, టీపీఎస్ నుంచి పూర్తి వివరాలు సేకరించారు. అనంతరం మార్షల్ ను కోర్టులో హాజరుపరచగా 14 రోజుల రిమాండ్ కు తరలించారు. శని, ఆదివారాలు సెలవు దినాలు కావడంతో మరో రెండు రోజులు జైలులోనే గడపక తప్పదని తేలిపోయింది.



## గెటౌట్ అనడం వల్లే వివాదం

44వ డివిజన్ కార్పొరేటర్ మెండి శ్రీలత



## దళిత జాతి గురించే గళం వినిపించా..

- సీపీతో వైరం లేదు.. సీఐ గురించే ప్రశ్నించా..
- కాంగ్రెస్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

4

దళిత జాతి గురించే తాను ప్రశ్నించానని.. ఎక్కడ ఉన్నా .. ఏ పదవిలో ఉన్నా తన జాతి గౌరవాన్ని కాపాడే ప్రయత్నం చేస్తానని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్పష్టం చేశారు. సీపీతో తనకు వ్యక్తిగతంగా వైరమేమీ లేదన్నారు. మానకొండూరు సీఐ సహా నలుగురు దళిత సీఐలను సీపీ విధుల్లో కొనసాగించకపోవడాన్ని తాను తప్పుపట్టానని.. ఈ విషయాన్ని సీఎం దృష్టికి కూడా తీసుకువెడతానన్నారు.



పీసీసీ నూతన అధ్యక్షుడిన ఎంపికైన ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్‌కు పీసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ కొనగాల మహేశ్ శుభాకాంక్షలు తెలిపారు.

## ఆ తరం నవరాత్రులు సాటిలేని జ్ఞాపకాలు



కరీంనగర్, ఎలగందుల్ టైమ్స్: జీవన యానంలో కాలం కొన్ని అనుభవాలని జ్ఞాపకాలని మిగిల్చి వెళ్తూ వర్ధమానంలో కొత్త అనుభూతులను ఇస్తుంది. అనుభూతి సంతోషాన్నిస్తే, జ్ఞాపకం సంతోషంతో పాటు కొంత ఉద్వేగాన్ని సంతృప్తిని పంచుతుంది. అదే అనుభూతికి జ్ఞాపకానికి ఉన్న తేడా. అలాంటి సమిష్టి వేడుకల మాధుర్యమే వినాయక నవరాత్రి ఉత్సవ జ్ఞాపకాలు. ఇప్పుడంటే వీధి వీధిలో వినాయక మండపాలు వెలిశాయి కానీ అప్పట్లో ఒక ఊరికి ఒకటో రెండో మండపాలు మాత్రమే ఉండేవి పెద్ద పట్టణాల్లో నగరాల్లో కూడా ఒక నిర్దిష్ట సంఖ్యలోనే వినాయక మండపాలు ఉండేవి. ఇద్దరి సమన్వయంలోనే పనులన్నీ సజావుగా జరిగేవి. వినాయక నవరాత్రుల్లో వర్గ వర్ణ భేదాల ప్రభావం కనిపించిన దాఖలాలు ఎప్పుడూ లేవు. కానీ విధివిగా నవరాత్రి ఉత్సవాలు నిర్వహించే పరిస్థితి అప్పట్లో లేదు దానికి ప్రధాన కారణం మనుషులలో ఉన్న సమైక్యత భావం ఊరంతా ఒకటేనన్న ఒక భావన. కాకరమైన నిర్వహకుల ఆధిపత్య కాంక్ష పెరిగి ఒక మండపం రెండుగా మూడుగా ఏర్పడటానికి కారణం.

కానీ పాత కాలంలో అలా కాదు ఒకరిద్దరూ పెద్ద మనుషుల నేతృత్వంలో ఉత్సవాలు ఘనంగా వైభవంగా ప్రేమానురాగాల మధ్య జరిగేది. ఏడాది పొడుగు ఎవరి పనుల్లో వారు ఉండి సుదూర ప్రాంతాల్లో ఉన్నవారు సైతం ఇలాంటి వేడుకలు ఉత్సవాల సందర్భంలోనే సొంత ఊరికి వచ్చి వాటిల్లో పాల్గొనడం వారి వంతు సహాయం చేయడం. నిర్వహణలో భాగంగా కార్యదక్షత ఒకరిది అయితే ఆర్థిక సహకారం ఇంకొకరిది ఉండేది.ఇద్దరి సమన్వయంలోనే పనులన్నీ సజావుగా జరిగేవి. వినాయక నవరాత్రుల్లో వర్గ వర్ణ భేదాల ప్రభావం కనిపించిన దాఖలాలు ఎప్పుడూ లేవు. ఆ తొమ్మిది రోజులు ఊరంతా ఒక్క కుటుంబంలా కలిసి ముచ్చటించుకునే సందర్భం ఇప్పటికీ కళ్ళల్లో మెదులుతూ ఉంటుంది. కేవలం ఆధ్యాత్మిక విషయాలు మాత్రమే కాకుండా ఊరి సంగతులు సామాజిక ఆరోగ్యపరమైన ముచ్చట్లు మనుషుల బాగోగులు అన్ని చర్చించుకొనడానికి ఒక వేదికగా నవరాత్రి ఉత్సవాలు ఉండేవి వాటితో పాటే వినోద కార్యక్రమాలు విరివిగా సాగే ఒగ్గు కథలు,హరికథలు,యక్షగానాలు సంబంధిత జానపద కళాకారులచే ప్రదర్శనలు ప్రతి రాత్రి వేసేవారు.ఎంత రాత్రైనా మంటపాల వద్ద చాపలు పరుచుకుని తనివి తీరా ఆస్వాదించేవారు. ఇక సినిమా ప్రదర్శనలు అయితే ఒక గొప్ప అనుభూతిని ఇచ్చే 16 ఎంఎం ప్రొజెక్టర్ తెచ్చి తెల్లని పరదా కట్టి సినిమా నడిపిస్తుంటే ఆ అనుభూతి వినాయక ఉత్సవాల్లో ఒక కీలకంగా మిగిలేది. దానితో పాటు మిమిక్రీ మ్యాజిక్ కళాకారులను రప్పించి ప్రదర్శనలు ఇప్పిస్తుంటే ఎంతో సంబరంగా అనిపించేది.

అప్పటి వినాయక మండపాలు భక్తి విజ్ఞానం వినోదం తో ఎంతో ఉల్లాసాన్ని ఇచ్చేవి మారుతున్న కాలం పరిస్థితుల వల్ల నాడీ నవరాత్రులకు ప్రస్తుత నవరాత్రులకు ఎంత తేడా ఉందో ఆ తరం మనుషులకు సులభంగా అర్థమవుతుంది.

## మహిళా సమస్యల పరిష్కార వేదిక 'శుక్రవారం సభ'





### మహిళల దరఖాస్తులు స్వీకరిస్తాం

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్, ఎలగందుల్ టైమ్స్: మహిళా సమస్యలన్నింటికీ శుక్రవారం సభ ఒక పరిష్కార వేదికగా నిలుస్తోందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కోతిరాంపూర్ అంగన్వాడీ కేంద్రాల సమన్వయంతో స్థానిక అన్నమనేని గార్డెన్ లో శుక్రవారం సభ, పోషణ మాసం ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు తమ సమస్యలు ఏవైనా శుక్రవారం సభలో విన్నవించుకోవచ్చని, సభానంతరం దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు. ప్రతి మహిళ, గర్భిణీ, బాలింత శుక్రవారం సభకు తప్పక హాజరుకావాలని సూచించారు. సభలో పలు విషయాలు చర్చించుకోవడం ద్వారా మహిళల్లో మానసిక ఉత్తేజం కలుగుతుందని అన్నారు. ఏఎన్ఎం, ఆశ, అంగన్వాడి సిబ్బంది సహా ప్రభుత్వ యంత్రాంగం శుక్రవారం సభకు హాజరవుతుందని, దీనివల్ల సమస్యకు అప్పటికప్పుడే పరిష్కారం లభిస్తుందని అన్నారు. ఆరోగ్య మహిళా కార్యక్రమం ద్వారా జిల్లాలోని మహిళలందరికీ రూ.45 వేలు ఖరీదు చేసే సుమారు 50 రకాల పరీక్షలు నిర్వహిస్తున్నామని, వీటిని ప్రతి మహిళ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మూడు నెలలకు ఒకసారి ఆరోగ్యపరీక్ష చేసుకోవడం ద్వారా ప్రాణాంతకమైన వ్యాధులను ముందే గుర్తించి జాగ్రత్త పడవచ్చని తెలిపారు. గర్భిణీలు షుగర్, బీపీతోపాటు లివర్ ఫంక్షన్ టెస్ట్ కచ్చితంగా చేయించుకోవాలని సూచించారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఈ పరీక్ష అందుబాటులో ఉందని తెలిపారు. దీనివల్ల మాతృ మరణాన్ని నివారించవచ్చని వివరించారు. అంగన్వాడీ కేంద్రాల్లో ప్రాథమిక విద్యతో పాటు ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా పిల్లలలో సృజనాత్మకతను పెంపొందించే ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడి చిన్నారుల ప్రదర్శన ఆకట్టుకుంది. అనంతరం "మేము సైతం" చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భిణీలకు సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి, వైద్యాధికారి సుజాత, మెప్మా పీడీ స్వరూప రాణి, కార్పొరేటర్ ఐలేందర్ యాదవ్, ఇన్చార్జి సిడిపిఓ రమాదేవి, ప్రభుత్వ వైద్యుడు సాయి ప్రసాద్, పాల్గొన్నారు.

## కార్పొరేట్ అనుకూల వ్యవసాయ విధానాలపై ఉద్యమించండి

### తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మిల్కూరి వాసుదేవరెడ్డి



కరీంనగర్, ఎలగందుల్ టైమ్స్: వ్యవసాయ రంగంలో ప్రభుత్వ పెట్టుబడులు పెరగాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మిల్కూరి వాసుదేవ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. డిజిటలైజేషన్ పేరుతో కార్పొరేట్ల చేతుల్లో వ్యవసాయ రంగాన్ని పెడుతున్నారని, కానీ ఇది రైతాంగం జీవనోపాధికి ముప్పుగా పరిణమించిందని పేర్కొన్నారు. బీజేపీ అనుసరిస్తున్న కార్పొరేట్ అనుకూల వ్యవసాయ విధానాలకు వ్యతిరేకంగా సమైక్యంగా ఉద్యమించాలన్నారు.

భారతదేశంలో అధిక భాగం రైతుల్లో చిన్న, సన్నకారు రైతులు, భూమిలేని, కౌలు రైతులు వున్నారు. బడా వ్యాపారవేత్తల డిజిటలైజేషన్‌లో వీరిని కూడా చేర్చినట్లైతే ఇక మొత్తంగా వ్యవసాయ ఉత్పత్తులపై కార్పొరేషన్ల ఆధిపత్యం చెలాయిస్తాయని, రైతుల జీవనోపాధి దెబ్బ తింటుందని పేర్కొన్నారు. ఈ నెల 2వ తేదీన డిజిటల్ అగ్రికల్చర్ మిషన్ (డీఎఎం)కు అధిక ప్రాధాన్యతనిస్తూ ఏడు కొత్త పథకాలను కేంద్ర క్యాబినెట్ ఆమోదించిందని, రైతుల ఆదాయాన్ని పెంచేందుకే ఈ ప్రాజెక్టు అని ప్రభుత్వం చెబుతోందని, వ్యవసాయం, సంబంధిత రంగాలకు రూ.14వేల కోట్ల కేటాయింపులను ఆమోదించిందని, అంతర్జాతీయ ఆర్థిక పెట్టుబడిదారుల డిమాండ్లకు అనుగుణంగా భారత వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజేషన్ చేయడానికే ఈ ప్రాజెక్టు చేపట్టారని పేర్కొన్నారు.అలాగే వ్యవసాయ పరిశోధనను 'ఆధునీకరించడానికి' ప్రకటించిన పథకంలో కేంద్ర ప్రభుత్వ స్వేచ్ఛా మార్కెట్ ప్రవృత్తి స్పష్టంగా కనిపిస్తుందన్నారు. నయా ఉదారవాద, నూతన విద్యా విధానం (ఎన్ఈపీ) కు అనుగుణంగా వుండేలా వ్యవసాయ రంగ పరిశోధనను ఆధునీకరిస్తున్నామని పేర్కొంది. అంటే దీనివల్ల ప్రభుత్వ పెట్టుబడులు వ్యవసాయ రంగంలో మరింత తగ్గిపోతాయి. భారతీయ వ్యవసాయ పరిశోధనా ఎజెండాకు రూపమివ్వడంలో డిజిటల్, వ్యవసాయ కార్పొరేషన్ల ప్రభావం ఎక్కువవుతుందని పేర్కొన్నారు. బేయర్, సింజెటా, అమెజాన్ సహా బహుళ జాతి కార్పొరేషన్లు భారత వ్యవసాయ పరిశోధనా మండలి (ఐసీఏఆర్)తో ఒప్పందాలపై సంతకాలు చేయడం ద్వారా పెద్ద ఎత్తున దేశ వ్యవసాయ రంగంలోకి ప్రవేశిస్తున్న నేపథ్యంలో వీటిని చూడాల్సి వుంటుందన్నారు. 2024-25 బడ్జెట్‌లో ప్రైవేట్ పరిశోధనకు ప్రభుత్వ నిధులు ఇస్తామని కూడా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. వ్యవసాయ రంగాన్ని కార్పొరేటీకరించడానికి బీజేపీ పాల్పడుతున్న నీచపుటెత్తుగడల పట్ల జాగ్రత్తగా వుండాల్సిందిగా పేర్కొన్నారు.

## వింధ్యావ్యాలీ పాఠశాలలో మట్టి వినాయక విగ్రహాల తయారీ, పంపిణీ



కరీంనగర్, ఎలగందుల్ టైమ్స్: జిల్లా కేంద్రంలోని మెహర్ నగర్ వింధ్యావ్యాలీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మట్టి వినాయక విగ్రహాల తయారీ, పంపిణీని విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల చైర్మన్ రామవరం లక్ష్మీ ప్రకాష్ రావు ప్రారంభించి మాట్లాడారు. పర్యావరణ హితమైన మట్టి విగ్రహాలను విద్యార్థులు తయారుచేసి కాలుష్య రహిత సమాజ నిర్మాణంలో పాలు పంచుకోవడం ఆనందంగా ఉందన్నారు. విద్యార్థులు సంస్కృతి సాంప్రదాయాలను పాటిస్తూ వారిలో దాగివున్న నైపుణ్యాలను వెలికితీస్తూ వినాయక విగ్రహాలను తయారు చేయడం అభినందించదగ్గ విషయం అన్నారు. విద్యార్థులు మట్టి, గోధుమపిండి, బియ్యం పిండి, మైదాపిండి, సెనగపిండి, తదితర పదార్థాలను ఉపయోగించి వినాయక విగ్రహాలను స్వహస్తాలతో అందంగా తయారు చేసి ఈ కార్యక్రమంలో ప్రదర్శించారు.


మీ ఆరోగ్యం, మా ప్రాధాన్యత
ఫార్చ్యూన్
మెడ్‌కేర్ హాస్పిటల్
RAY OF HOPE
సివిల్ హాస్పిటల్ ప్రక్కన, కరీంనగర్
మా నిపుణుల సంరక్షణతో
నొప్పి లేని
జీవితాన్ని అశ్వదించండి!
సహాయం చేయడానికి
మా అంకితభావంతో కూడిన బృందం ఇక్కడ ఉంది.
HELPLINE 9985 104 108

## మట్టి గణపతిని పూజించాలి



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: ఇంటింటా మట్టి గణపతి విగ్రహాలను పూజించి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడుదామని కరీంనగర్ మున్సిపల్ కమిషనర్ చాహత్ వాజ్ పాయ్ పిలుపునిచ్చారు. శుక్రవారం యువ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు సత్తినేని శ్రీనివాస్ ఆధ్వర్యంలో రూపొందించిన మట్టి గణపతి లను పూజిద్దాం! – పర్యావరణాన్ని కాపాడుదాం!! అనే ప్రజలను చైతన్య పరిచే పోస్టర్ ను మున్సిపల్ కార్యాలయంలో ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కరీంనగర్ మున్సిపల్ కమిషనర్ చాహత్ వాజ్ పాయ్ మాట్లాడుతూ మట్టి విగ్రహాలను పూజించి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని, పర్యావరణ పరిరక్షణకు దోహదపడే మట్టి విగ్రహాలను ప్రతిష్టించి పూజించాలని అన్నారు. రసాయనలతో తయారైన ప్రతిమలతో ఎంతో ప్రమాదకరమని దీనినీ అందరు గుర్తించాలని, పిఓపిలతో తయారైన వాటిని ఆదరిస్తే జీవరాశి మనుగడకు ప్రమాదకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యువ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు సత్తినేని శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి జక్కని సాయిరాం,కార్యదర్శి సజ్జన కమలాకర్, సంయుక్త కార్యదర్శి సాయి చందు,చంద్ర కళ, లావణ్య శ్వేత, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

### పర్యావరణాన్ని కాపాడడంకూడా భక్తి గా భక్తులు భావించాలి

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:పర్యావరణాన్ని కాపాడాలని మరియు ప్లాస్టిక్ నిర్మూలన పిఓపి విగ్రహాల తగ్గింపు దిశగా మున్సిపల్ కార్పొరేషన్ ప్రతి డివిజన్ కు మట్టి గణపతి ప్రతిమలను ప్రతి సంవత్సరం పంచడం జరుగుతున్నది ఈరోజు మూడో డివిజన్ కార్యాలయం వద్ద స్థానిక కార్పొరేటర్ కంసాల శ్రీనివాస్ గారు మరియు ఆర్పి సభ్యులతో కలిసి మట్టి గణపతులను భక్తులకు అందించడం జరిగినది ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడు కోవలసిన బాధ్యత మన అందరిపై ఉన్నదని భక్తితో పాటు పర్యావరణాన్ని కాపాడడం కూడా భక్తిగా భావించి ప్రతి ఒక్కరు మట్టి గణపతి పూజించాలని అందుకే ప్రతి సంవత్సరం ఆ దిశగా మున్సిపల్ కార్పొరేషన్ నుండి మేము మట్టి గణపతి లను భక్తులకు అందిస్తున్నామని తెలిపారు ఈ గణపతులను తీసుకోవడానికి డివిజన్లో చాలామంది ఆసక్తి చూపించారని తెలిపారు ఈ నవరాత్రి ఉత్సవాలలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అలాగే శోభాయాత్రలకు ఆటంకాలు కలగకుండా మున్సిపల్ నుండి అన్ని చర్యలు చేపట్టామని తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కంసాల శ్రీనివాస్ గారు మరియు ఆర్పి సభ్యులు మెంగని రజిత లత మెట్ట పద్మజ మరియు మహిళా సంఘం నాయకులు నారాయణమ్మ సుల్తానా టిఆర్ఎస్ నాయకులు పెండ్యాల మహేష్ కుమ్మరి విద్యాసాగర్ కల్లేపల్లి నవీన్ కీర్తి సాయి మరియు డివిజన్ జమాన్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకుల తయారీ

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:ఉన్నత పాఠశాల ఇందుర్తి లో విద్యార్థులచే మట్టి గణపతులను తయారు చేయించడం జరిగినది. ప్రస్తుత పరిస్థితులలో ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారుచేసిన వినాయకులను ఉపయోగించడం వల్ల చెరువులలో, కుంటలలో జల జీవరాశులు అంతమయ్యే అవకాశం మరియు నీరు కలుశ్యం కలుగుతుంది .దీనిని నివారించడానికి విద్యార్థులచే రాగడి మట్టి తో వినాయకులను తయారు చేసి అందించడం జరిగినది. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయప్రద, తిరుపతి, మంజుల ,ప్రతాపరెడ్డి, చారి, వేణు, ఓదెలు కుమార్ పాల్గొన్నారు.

# దళిత జాతి గురించే గళం వినిపించా

**- సీపీతో వైరం లేదు.. సీఐ గురించే ప్రశ్నించా...**

**- మంత్రి పొన్నం సిఫార్సులు బేఖాతరు...**

**- కాంగ్రెస్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ...**



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: దళిత జాతి గురించే తాను ప్రశ్నించానని.. ఎక్కడ ఉన్నా .. ఏ పదవిలో ఉన్నా తన జాతి గౌరవాన్ని కాపాడే ప్రయత్నం చేస్తానని మానకొండూరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్పష్టం చేశారు. శుక్రవారం ఇక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీపీ పై ఫిర్యాదు చేసిన విషయాన్ని ప్రస్తావించగా .. సీపీతో తనకు వ్యక్తిగతంగా వైరమేమీ లేదన్నారు. మానకొండూరు సీఐ సహా నలుగురు దళిత సీఐలను సీపీ విధుల్లో కొనసాగించకపోవడాన్ని తాను తప్పుపట్టానని.. ఈ విషయాన్ని సీఎం దృష్టికి కూడా తీసుకువెడతానన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ స్వయంగా నలుగురు దళిత సీఐలకు పోస్టింగ్ ఇప్పించినా కూడా వారిని వెనక్కి పంపడం ఎంత వరకు సమంజసమని కవ్వంపల్లి ప్రశ్నించారు. సీపీ గురించి తాను తప్పుగా మాట్లాడలేదని మంచి చేస్తే సమర్థిస్తానని, చెడు చేస్తే వ్యతిరేకిస్తానని కవ్వంపల్లి స్పష్టం చేశారు. కమిషనరేట్ పరిధిలో దళిత సీఐ పోస్టింగ్ ల విషయంలో సీపీ వైఖరిని మాత్రం తప్పుపడుతున్నట్టు తెలిపారు. సీఐలు కిరణ్, రవి కుమార్, రమేష్, సదన్ కుమార్ ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వారేనని, తమ జాతి బిడ్డలపై జరుగుతున్న అన్యాయంపై గొంతు విప్పాల్సి వచ్చిందన్నారు. దళిత సీఐలు కష్టపడి పోస్టింగ్ లు తెచ్చుకుంటే సీపీ తిప్పి పంపడం, ఐజీ ఉత్తర్వులు సైతం ధిక్కరించి సీపీ ఇష్టారాజ్యంగా వ్యవహరించడాన్ని ముఖ్యమంత్రి, డీజీ దృష్టికి తీసుకెళ్లామని ఆయన చెప్పారు. బీఆర్ఎస్ పాలనలో రసమయి రెడ్డి సామాజికవర్గానికి చెందిన వారిని సీఐ గా నియమించుకోగా, ఇప్పుడు తాను దళిత సామాజికవర్గానికి చెందిన సీఐలు ఉండాలని కోరుకోవడం తప్పా అని ఆయన ప్రశ్నించారు. బీఆర్ఎస్ పాలనలో పోస్టింగుల కోసం లెటర్లు ఇచ్చి డబ్బులు తీసుకునే వారని, కాంగ్రెస్ పాలనలో మాత్రం ఆ సంస్కృతికి చరమగీతం పాడామన్నారు.

**కౌశిక్ ..నోరు అదుపులో పెట్టుకో...**

హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కల్లుతాగిన కోతిలా చిందులు వేయడం మానుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి హితవు చెప్పారు. ఈ వ్యవహారానికి ఫోన్ ట్యాంపింగ్ ను ముడిపెట్టడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. నోరు తెరిస్తే బాగుండదని ఆయన కౌశిక్ రెడ్డిని హెచ్చరించారు. మీ చరిత్రలు తెలియందెవరికి అని ఆయన ప్రశ్నించారు. ఎస్ ఐలు, సీఐల దగ్గర పండుగలు, పబ్బాల పేరుతో పొట్టేళ్ల తెప్పించుకొని దావతులు చేసుకొనే కౌశిక్, రసమయిలు సుద్ద పూసల్ల మాట్లాడటం విడ్డూరంగా ఉందని సత్యనారాయణ విమర్శించారు.

**అక్రమ కేసులు లేవు...**

బీఆర్ఎస్ పాలనలో ప్రతిపక్ష పార్టీల నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు, రౌడీ షీట్లు, బైండోవర్ కేసులు పెట్టి ఇబ్బందుల పాల్జేసేవారని కవ్వంపల్లి ఆరోపించారు.మానకొండూర్ నియోజవర్గంలో అనేక మందిపై ఈ తరహా కేసులు నమోదు చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రతిపక్షాలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం లేదని, అలాగే అక్రమ కేసులు నమోదు చేయడం లేదన్నారు. గులాబీ నేతలు, కార్యకర్తలపై ఏమైన కేసులు నమోదై ఉంటే అవి వారు చేసిన తప్పుడు పనులు వల్ల నమోదైనవే తప్ప బనాయించిన తప్పుడు కేసులు ఎంతమాత్రం కావని ఆయన స్పష్టం చేశారు.

**రసమయి .. నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటా...**

పోలీసుశాఖలో పోస్టింగ్ ల పేరిట తాను డబ్బులు తీసుకున్నట్టు నిరూపించగలిగితే రాజకీయాలను నుంచి వైదొలుగుతానని సత్యనారాయణ ప్రకటించారు. ఇటీవల మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. ఇటీవల సీఐ పోస్టింగ్ కోసం తాను 20 లక్షల రూపాయలు తీసుకున్నట్టుగా చేసిన ఆరోపణలను రుజువు చేయాలని డాక్టర్ కవ్వంపల్లి డిమాండ్ చేశారు. నిరూపించలేకుంటే ఇక ముందు తప్పుడు ఆరోపణలు చేయకుండా నోరుమూసుకొని ఉండాలని, లేకుంటే తగిన శాస్తి తప్పదని ఆయన హెచ్చరించారు. ఓటమిని జీర్ణించుకోలేని బాలకిషన్ బట్టకాల్చి మీదేసే విధంగా తనపై తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రజలను పక్కదోవపట్టిస్తున్నారని ఆయన ఆరోపించారు. సెక్రటేరియట్ కు వెళ్లేది నియోజకవర్గానికి నిధులు మంజూరు చేయించుకోవడానికే తప్ప బాలకిషన్ మాదిరిగా డబ్బుల కోసం పైరవీలు చేయడం లేదన్నారు.వరదల సమయంలో తాను గ్రామాల్లో పర్యటించానని, తోటపల్లి గ్రామానికి చెందిన లక్ష్మయ్య అనే మత్స్యకారుడు వాగులో కొట్టుకుపోయిన ప్రదేశాన్ని స్వయంగా సందర్శించి పరిస్థితిని సమీక్షించి గాలింపు చర్యలు ముమ్మరం చేయించానని, రాష్ట్ర బీసీ సంక్షేమం,రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో వరద తాకిడికి గురైన గ్రామాలను సందర్శించామన్నారు. ఇవాళ మృతుడు లక్ష్మయ్య కుటుంబానికి రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియాను అందజేసినట్టు ఎమ్మెల్యే సత్యనారాయణ తెలిపారు. వరదల వేళ తాను హైదరాబాద్ కే పరిమితమైనట్టుగా రసమయి సాగించిన ప్రచారంలో వాస్తవం లేదన్నారు.

# తెలంగాణ ఆఫీస్ సబార్డినేట్ జిల్లా కార్యవర్గం రద్దు



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: తెలంగాణ ఆఫీస్ సబార్డినేట్, కాంటినెంట్, ఎన్ఎంఆర్, పార్టు టైమ్ స్వీపర్స్,అసంఘటిత కార్మికుల దినసరి వేతన ఉద్యోగుల కేంద్ర సంఘం రిజిస్ట్రేషన్ నెంబర్ (823/2010)హైదరాబాద్, కేరాఫ్ కరీంనగర్ జిల్లా సంఘాన్ని రద్దు చేస్తున్నట్లుగా, ఆ సంఘ వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి మోహన్ తెలిపారు. అలాగే సంఘాన్ని తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లుగా శుక్రవారం కరీంనగర్ కలెక్టరేట్ కార్యాలయంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2010లో చిరు ఉద్యోగులకు, దినసరి వేతల కూలీలకు, అట్టడుగు వర్గాల ప్రజలకు న్యాయం చేయాలనే సంకల్పంతో ప్రారంభించిన ఈ సంఘంలో ముఖ్యమైన వ్యక్తులు మరణించినారని తెలిపారు. మరణించిన వారి స్థానంలో ఇంతవరకు తాను ఎవరిని నియమించలేదని ఆయన తెలిపారు.

# అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో ఘనంగా జై గణేశ్






కరీంనగర్, ఎలగందుల్ టైమ్స్: గణపతి పూజ చాలా మహిమాన్వితమైనదని మరియు సకల శుభాలను ప్రసాదించేదని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి గారు స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో వేద బ్రాహ్మణుల వేద మంత్రాల మధ్య పండుగ వాతావరణాన్ని తలపించే విధంగా వినాయక చవితిని పురస్కరించుకొని ఏర్పాటు చేసినటువంటి ముందస్తు వినాయకచవితి ఉత్సవ్ ను శాస్త్రోక్తంగా వేదమంత్రాలతో జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు పండుగలలో వినాయచవితికి ప్రత్యేకత ఉన్నదని మరియు చవితి పండుగ ఎంతో ప్రాశ్చస్తమైనదని చెప్పారు. ప్రజలందరు పర్యావరణ హితంగా మెదలాలని మరియు పర్యావరణ పరిరక్షణే ప్రధాన విధిగా భావించి ముందుకు సాగాలని కోరారు. ఉత్సవాలు అనగానే చాలా మంది అవగహాన లేకుండా ఖర్చులు చేస్తారని దానిని విస్మరించి ఆధాయ వనరులను పెంపొదించుకునే దిశగా పయనించాలని వారు చెప్పారు. మట్టి విగ్రహాలను పూజించడం వలన ముల్లోకాల్లో పూజలు చేసినంత ఫలితం వస్తుందని పలు పురాణాల్లో స్పష్టంగా లిఖించబడినదని గుర్తుచేస్తూ ప్రతి ఒక్కరు ఉత్సవాలలో మట్టి గణపతిని ప్రతిష్ఠించి పర్యావరణ పరిరక్షకులుగా ఉండాలని పిలుపునిచ్చారు. నేడు చాలా మందికి అవగాహన లేకపోవటం వలన ఇష్టానుసారంగా ప్రతిమలను ప్రతిష్టిస్తున్నారని గుర్తు చేస్తు ప్రతిష్టించటం చాలా మంచి సూచికని వారు పర్యావరణ అభిమానులుగా మట్టితో చేసినవి ప్రతిష్టించాలని సూచించారు. తద్వారా సమాజాన్ని కాలుష్య కొరల నుండి కాపాడావచ్చని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం వారు నిర్వహకులకు పారితోషికాలను ప్రకటించాలని మరియు రాయితీలు ఇవ్వాలని కోరారు. నిర్వాహకులు అందరు తప్పనిసరీగా పర్యావరణ పరిరక్షణ నియమాలను పాటించాలని మరియు మనవాళికి రక్షణగా ఉండాలని కోరారు. సమాజానికి చేయుతనివ్వాటానికై మరియు నిర్వాహకుల్లో ఉత్సహం నింపటానికై నేడు పాఠశాలలో మట్టి గణపతి ఉత్సవాన్ని వేడుకగా ఆనందోత్సవాల విద్యార్థుల కేరింతల నడుమ నిర్వహించామని తెలిపారు. ప్రతి ఒక్కరు మట్టి గణపతిని పూజించాలని మరియు ప్రకృతి మిత్రునిగా వ్యవహరించాలని చేప్పారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి మా గణవతి మట్టి గణపతి.... మరి మీది, మట్టి గణపతి శుభవలాలకు అధిపతి నృత్యాలు చాలా ఆకర్షింపచేశాయి మరియు స్వామి వారికి ప్రీతి పాత్రమైన మహా అభిషేకం, సిద్ధి బుద్ధి కళ్యాణం, హెూమం మరియు మహా ప్రసాదం చేపట్టి పండుగ వాతావర్ణాన్ని రెట్టింపు చేశారు. సదస్సులో భాగంగా విద్యార్థులచేత మట్టిగణపతి కి జై, మట్టి గణపతి ని పూజీద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం. మట్టి గణపతియే మహాగణపతి అని నినాదాలు చేయించి స్ఫూర్తి నింపారు. వేడుకలను మరింత ఉత్సాహపరిచే విధంగా సుమారు 150 మంది విద్యార్థులు వివిధ దేవతాముర్తుల రుపాల్లో విచ్చేసి భక్తి వాతావరణాన్ని రెట్టింపు చేశారు.పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఇండ్లు కూలిన వారికి తక్షణ నష్టపరిహారం అందించాలి

**కుంటుపడుతున్న ప్రజా పాలన..**

**బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య**




చిగురుమామిడి, ఎలగందుల్ టైమ్స్: ఎన్నికల్లో హామీలు ఇచ్చి అధికారం చేపట్టాక కాంగ్రెస్ ప్రభుత్వం అమలుకాని హామీలను సంక్షేమ పథకాల పేరుతో మొదట హడావిడిగా ప్రారంభిస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య ఆరోపించారు.శుక్రవారం చిగురుమామిడి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఓ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండలంలోని పలు గ్రామాల్లో కూలిపోయిన ప్రతి ఇంటికి కనీస అవసరాల కోసం 30 వేల రూపాయలు ప్రభుత్వం తరఫున వెంటనే నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రైతుల రుణమాఫీ రెండు లక్షలపైన ఉన్న వాటిని కూడా పరిగణలోకి తీసుకొని ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేయాలన్నారు.వరదలతో రోడ్లు ధ్వంసం అయ్యాయని పలు గ్రామాలకు వెళ్ళడానికి బ్రిడ్జీలు లేక రాకపోకలు నిలిచిపోయాయని ఎగ్లాస్పూర్ మీదుగా రేకొండ వరకు వెళ్ళడానికి బ్రిడ్జి,రోడ్డుకు గత ప్రభుత్వం రెండు కోట్ల 25 లక్షల రూపాయలు మంజూరు చేసిందని అనివార్య కారణాలవల్ల పనులు జరగలేకపోయాయని,కరీంనగర్-కోహెడ ప్రధాన రహదారిలో ఇందుర్తి ఎల్లమ్మ వాగు వద్ద ప్రతి వర్షాకాలంలో వాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుందన్నారు,వాగుపై హై లెవల్ బ్రిడ్జీ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్నారు,రహదారిలో వాగుపై బ్రిడ్జి లేక గత 40 సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోలేక ఉందన్నారు.హుస్నాబాద్ శాసనసభ్యుడు,రోడ్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నియోజకవర్గ సమస్యలపై శ్రద్ధ వహించి అధికారులతో మండలంలోని అన్ని గ్రామాల రోడ్లను పరిశీలించి తక్షణమే రోడ్లు బాగుచేయించాలన్నారు.మండలంలోని పలు గ్రామాల్లో వీధి కుక్కల బెడద తీవ్ర స్థాయిలో ఉందని నవాబుపేటలో చిన్నారిపై కుక్కలు దాడిచేస్తే ఇప్పటివరకు అధికారులు,ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. కనీస చర్యలు చేపట్టలేని గ్రామ పంచాయతీ కార్యదర్శి,ప్రత్యేక అధికారులు అని ఎద్దేవాచేశారు.బిఆర్ఎస్ పార్టీ చిగురుమామిడి గ్రామ శాఖ అధ్యక్షుడు ఆకవరం శివప్రసాద్, మండల ప్రచార కార్యదర్శి బెజ్జంకి రాంబాబు,తాజా మాజీ సర్పంచ్ బెజ్జంకి లక్ష్మణ్,రైతు సంఘం నాయకులు నాగెల్లి రాజిరెడి పాల్గొన్నారు.

## హిందూ ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా ఈశ్వర్



కరీంనగర్, ఎలగందుల్ టైమ్స్: కరీంనగర్ విశ్వహిందూ పరిషత్, హిందూ ఉత్సవ సమితి కమిటీ అధ్యక్షులుగా రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ తాటిపెల్లి ఈశ్వర్ ను ఎన్నుకోవడం జరిగింది. గతంలో డిప్యూటీ కలెక్టర్ విధులు నిర్వహించి రిటైర్ అయ్యా రు. హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులుగా ఎన్నిక కావడం పట్ల హిందూ సంఘాల నేతలు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోరక్ష విభాగ్ ప్రముఖ్ ఊట్కూరి రాధాకృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి ఆదిమూల విద్యాసాగర్, జిల్లా కోశాధికారి గర్రెపల్లి ఆంజనేయులు, నగర అధ్యక్షులు ఇనుగుర్తి రమేష్, నగర సహకారదర్శులు శ్రీనివాస సుదర్శన్, తోట రాజేందర్, జగదీష్, బజరంగ్దళ్ నగర సంయో జిక్ గుంజేటి రాజేందర్, నగర ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

**మట్టి వినాయకులను పూజించండి..**

కరీంనగర్ లోని విశ్వహిందూ పరిషత్ కార్యాలయం వద్ద శుక్రవారం నగర కార్పొరేటర్ కుర్ర తిరుపతి మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ...వినాయక చవితి పర్వ దినం రోజున కేవలం మట్టి వినాయకులను ప్రతిష్టించి, పూజించడం శ్రేష్టమన్నారు. ద్వారా వాటర్ పొల్యూ షన్, వాతావరణ కాలుష్యం జరగకుండా ఉంటుంది. కావున అందరూ మట్టి వినాయకులనే పూజించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోరక్ష విభాగ్ ప్రముఖ్ ఊట్కూరి రాధాకృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి ఆదిమూల విద్యాసాగర్, జిల్లా కోశాధికారి గర్రెపల్లి ఆంజనేయు లు, నగర అధ్యక్షులు ఇనుగుర్తి రమేష్, నగర సహ కారదర్శులు శ్రీనివాస సుదర్శన్, తోట రాజేందర్, జగదీష్, బజరంగ్దళ్ నగర సంయోజిక్ గుంజేటి రాజేందర్, నగర ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు మట్టి గణపతుల పంపిణీ




చిగుర్మామిడి, ఎలగందుల్ టైమ్స్: కరీంనగర్ కలెక్టరేట్లో సిబ్బందికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మట్టితో తయారుచేసిన గణేష్ విగ్రహాలను పంపిణీ చేశారు. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణానికి హాని చేయని మట్టి విగ్రహాలను పూజించాలని కోరారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో తయారుచేసిన విగ్రహాలు నీటిలో కరగకపోవడం వల్ల నీటి కాలుష్యం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా రెవెన్యూ అధికారి పవన్ కుమార్, మెప్మా పీడీ స్వరూపారాణి పాల్గొన్నారు.

# భగ్గుమన్న బల్దియా.. కలకలం రేపిన వాగ్వాదం

- కార్పొరేటర్ భర్త అరెస్టు, రిమాండ్..
- కమిషనర్ కు మద్దతుగా ఉద్యోగుల ధర్నా..
- మేయర్ వల్లేనని కార్పొరేటర్ శ్రీలత ధ్వజం..




కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో గురువారం చోటు చేసుకున్న చిన్న వివాదం చిలికి చిలికి గాలివానగా మారి తారాస్థాయికి చేరుకున్నది. కాంగ్రెస్ నేత మెండి చంద్రశేఖర్ ను శుక్రవారం తెల్లవారుజామున పోలీసులు అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించగా.. కమిషనర్ పట్ల దురుసుగా ప్రవర్తించడాన్ని నిరసిస్తూ మున్సిపల్ ఉద్యోగులు మున్సిపల్ కార్యాలయం ఎదుట నల్లబ్యాడ్జీలు ధరించి ఆందోళనకు దిగారు. ఐఎఎస్ అధికారి అయిన మున్సిపల్ కమిషనర్ చాహల్ బాజ్ పేయి పట్ల కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ భర్త మార్షల్ వ్యవహరించిన తీరు ఇప్పుడు నగరంలో చర్చనీయాంశంగా మారింది.

### ఏం జరిగింది...?

తన డివిజన్ కు సంబంధించిన ఒక సమస్యపై టౌన్ ప్లానింగ్ అధికారి తేజస్విని వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ మాజీ కార్పొరేటర్, ప్రస్తుత కార్పొరేటర్ మెండి చంద్రశేఖర్ గురువారం సాయంత్రం కార్యాలయంలో గొడవకు దిగారు. కావాలనే తమ ఫైల్ ను పెండింగ్ లో పెట్టారంటూ ఆగ్రహం వ్యక్తం చేయడంతో ఇరువురి మధ్య వాగ్వాదం జరిగింది. దీంతో మార్షల్ ఆ ఫైల్ ను తీసుకొని కమిషనర్ ఛాంబర్ వరకు చేరుకోగా .. అప్పటికే టీపీఎస్ తేజస్విని కమిషనర్ దృష్టికి తీసుకువెళ్ళారు. దీంతో మార్షల్ ఛాంబర్ లోకి అడుగుపెట్టి పరిస్థితి వివరించే క్రమంలోనే కమిషనర్ అసహనానికి లోనై ఆగ్రహం వ్యక్తం చేశారని తెలుస్తోంది. దీంతో మరింత అవమానంగా భావించిన మార్షల్ ఫిర్యాదు చేయడానికి వస్తే కూడా స్పందించకపోగా తన పట్ల అనుచితంగా ఆగ్రహం వ్యక్తం చేయడాన్ని ప్రశ్నిస్తూ గట్టిగా కేకలు పెట్టారు. చివరకు మార్షల్ ఛాంబర్ నుంచి వెళ్ళిపోగా కమిషనర్ చాహల్ బాజ్ పేయి పరిస్థితిని కలెక్టర్ పమేలా సత్పతికి వివరించగా.. అక్కడ నుంచి ఏసీపీ కార్యాలయం వెళ్ళి కాంగ్రెస్ నేత మార్షల్ పై ఫిర్యాదు చేశారు. అయితే రాత్రి వరకు కూడా ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయకపోవడంతో అధికార పార్టీ నేత అయినందున వివాదం రాత్రికి రాత్రి సద్దుమణిగిపోతుందని అందరూ భావించారు. అయితే శుక్రవారం తెల్లవారే సరికి పోలీసులు మార్షల్ ను అదుపులోకి తీసుకొన్నారని ప్రచారం మొదలైంది. అనంతరం సీఐ సరిలాల్ కూడా మున్సిపల్ కార్యాలయానికి వెళ్ళి విచారణ జరిపి కమిషనర్, టీపీఎస్ నుంచి పూర్తి వివరాలు సేకరించారు. అనంతరం మార్షల్ ను కోర్టులో హాజరుపరచగా 14 రోజుల రిమాండ్ కు తరలించారు. శని, ఆదివారాలు సెలవు దినాలు కావడంతో మరో రెండు రోజులు జైలులోనే గడపక తప్పదని తేలిపోయింది.

### బల్దియా ఉద్యోగుల నిరసన...

మున్సిపల్ కార్యాలయంలో జరిగిన వివాదం నేపథ్యంలో నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట టీఎన్జీవో సంఘం, మున్సిపల్ అన్ని విభాగాల అధికారులు ఉద్యోగులు, సిబ్బంది ధర్నాకు దిగారు. నల్ల బ్యాడ్జీలు ధరించి.....మున్సిపల్ ఉద్యోగుల పై గొడవకు దిగి దుర్భాషలాడిన వారిని శిక్షించాలని నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. ఉద్యోగుల విధులకు ఆటంకం కలిగించే వారి పై చట్ట పరమైన చర్యలు తీస్కోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ... ప్రజలకు సేవలందిస్తున్న అధికారులు, ఉద్యోగుల పై గొడవకు దిగడం, దురుసుగా ప్రవర్తించడాన్ని తీవ్రంగా ఖండించారు. తమ ఉద్యోగుల పై దాడి చేసిన వారిని చట్ట పరంగా కఠిణ శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల పై దాడికి దిగిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అదనపు కమీషనర్ సువార్త మాట్లాడుతూ... అధికారులు, ఉద్యోగుల నుండి సామరస్యంగా పనులు చేసుకోవాలే తప్ప తమ ఉద్యోగుల పై దురుసుగా ప్రవర్తించడం సరి కదన్నారు. సుదూర ప్రాంతాల నుండి ఉద్యోగ రిత్యా వచ్చి ప్రజలకు సేవలందించే తమ ఉద్యోగులను భయపెట్టి పనులు చేయించుకోవడం మంచిది కాదన్నారు. సామరస్యంగా ప్రతి సమస్యను పరిష్కరించడానికి తాము సిద్దంగా ఉన్నామని... ప్రజలకు సేవలు అందించడం తమ బాధ్యత అన్నారు. నగరపాలక సంస్థ అదనపు కమీషనర్ సువార్త, డిప్యూటీ కమీషనర్ స్వరూప రాణీ, అసిస్టెంట్ కమీషనర్ వేణు మాధవ్, ఈఈ యాదగిరి, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు ధారం శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు హర్మింధర్ సింగ్, టీఎన్జీవో రాష్ట్ర కార్యవర్గం గూడ ప్రభాకర్, రాగి శ్రీనివాస్, ఉమెన్ చైర్ పర్సన్ ఎరుమల్ల శారద, టీఎన్జీవో నాయకులు తోట రామస్వామి, శంకరయ్య, సుమంత్ రావు, కిరణ్ కుమార్ రెడ్డి, కర్నాకర్, రాజేశ్వరరావు, వెంకన్న, లవకుమార్, నారాయణ, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

### గెటౌట్ అనడం వల్లే వివాదం.. మెండి శ్రీలత...

తన డివిజన్ కు సంబంధించిన సమస్యను నెలల తరబడిగా పెండింగ్ లో పెడుతుండటం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని 44వ డివిజన్ కార్పొరేటర్ మెండి శ్రీలత స్పష్టం చేశారు. శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. తీగలగుట్టపల్లిలోని లక్కిరెడ్డి సుకన్య అనే మహిళకు చెందిన టౌన్ ప్లానింగ్ సమస్యపై నగరపాలక సంస్థ కార్యాలయంలో గతంలో ఫిర్యాదు చేయగా రెండుసార్లు నోటీసులు జారీ చేశారని గుర్తు చేశారు. ఆ తర్వాత నవీన్ బదిలీ కాగా ఆ స్థానంలో టీపీఎస్ గా తెజస్విని బాధ్యతలు చేపట్టారని... అప్పటి నుంచి ఈ సమస్యపై టీపీఎస్ తేజస్విని వద్దకు వెళ్లి అడగగా పెడచెవిన పెట్టారన్నారు. గురువారం సాయంత్రం సుమారు 6.00 గంటల సమయంలో బాధితురాలు సుకన్యతో కలిసి టీపీఎస్ తేజస్వినికి దగ్గరకు వెళ్లి నోటీసులు ఇవ్వాలని కోరామన్నారు. టీపీఎస్ తేజస్వినికి సమస్యపై పూర్తి అవగాహన ఉన్నా కూడా తమ ముందే ఫైల్ పక్కన పెట్టారన్నారు. ఇదేంటని ప్రశ్నిస్తే మాజీ కార్పొరేటర్, ప్రస్తుత కార్పొరేటర్ భర్త మార్షల్ మొఖంపైనే ఫైల్ విసిరి వేసిందన్నారు. దీంతో ఆ ఆ ఫైల్ ను పట్టుకొని కమిషనర్ ఫిర్యాదు చేసేందుకు కమిషనర్ చాంబర్ కు వెళ్లగా, టీపీఎస్ తేజస్విని ఈ విషయంలో కమిషనర్ కు తప్పుడు సమాచారం అందించారని ఆమె వివరించారు. దీంతో విషయం తెలియక కమిషనర్ తనను గెటౌట్ అంటూ దురుసుగా మాట్లాడారన్నారు. కమిషనర్ హెూదాలో ఉండి కూడా మాజీ ప్రజాప్రతినిధితో ఇలా మాట్లాడడమేంటని ప్రశ్నించడం జరిగిందని.. సామాన్య ప్రజలు వచ్చినా సక్రమంగా సమాదానం చెప్పాల్సిన కమిషనర్ దురుసుగా మాట్లాడిన మాటలు వెనక్కి తీసుకోవాలని సూచించినప్పటికీ కమిషనర్ పట్టించుకోలేదన్నారు. బల్దియాలో జరుగుతున్న అవినీతిపై నిర్విరామ పోరాటం చేస్తున్న తమపై ఇలా వ్యవహరించిన తీరు సరిగా లేదన్నారు. ప్రజా సమస్యలు మాట్లాడేందుకు వెళితే దళితులమైనందున తమ మనోభావాలు దెబ్బతీసే విధంగా వ్యవహరించిన ఇరువురు అధికారులపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని ఆమె కోరారు.

## అల్ఫోర్స్ ఆధ్వర్యంలో మట్టి గణపతుల అవగాహన ర్యాలీ




కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: సమాజంలో ప్రతి ఒక్కరు సామాజికంగా మెదలలాని మరియు పర్యావరణాన్ని అన్ని కోణాల్లో పరిరక్షించాలని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి గారు స్థానిక తెలంగాణ చౌక్ వద్ద ఏర్పాటు చేసినటువంటి మట్టి గణపతుల అవగాహన సదస్సుకు మరియు మట్టి గణపతుల వితరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి ప్రాథమిక విధి అని తెలుపుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్లో తయారు చేసిన విగ్రహాలు పర్యావరణంలో ఉన్న వనరులు తగ్గిస్తాయని మరియు మానవాళికి తీవ్రమైన ముప్పు ఏర్పడుతుందని చెప్పారు. ప్రజల్లో చైతన్యం కల్పించాడానికి మరియు పర్యావరణ పరిరక్షణకు చేయూతనివ్వటానికై నేడు భగత్నగర్ లోని ఆల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులచే మట్టి గణపతుల అవగాహన ర్యాలీని నిర్వహించడమే కాకుండా ప్రజలకు మట్టి గణపతుల ప్రతిమలను పంపిణి చేయడం జరిగిందని చెప్పారు. పాఠశాల వద్ద అవగాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించగా, ఈ ర్యాలీ గీతాభవన్ వరకు కొనసాగిందని చెప్పారు. ర్యాలిలో భాగంగా విద్యార్థులందరు గణపచి మాస్కను ధరించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు మరియు చైతన్యవంతమైన నినాదాలతో అలోచింపచేశారు. మట్టి గణపతికి జై!, మట్టి గణపతియే మహాగణపతి, మట్టిగణపతిని పూజిద్దాం - పర్యావరణాన్ని పరిరక్షిద్దాం తదితర నినాదాలు చేసి ప్రజల్లో నూతన ఒరవడిని సృష్టించారు. పంపీణిలో భాగంగా సుమారు 300 ప్రతిమలను నగర ప్రజలకు అందజేశారు. స్వీకరించిన వారు నరేందర్ రెడ్డి గారిని చాలా ఘనంగా సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయుల మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణకుంట చెరువుపై ప్రజాభవన్ లో ఫిర్యాదు


కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: ఈ రోజు అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ఆధ్వర్యంలో బ్రాహ్మణ కుంట చెరువు శిఖం భూమిని కబ్జాదారుల నుండి కాపాడాలని, తప్పుడు రిపోర్టులు ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలని హైదరాబాద్ లోని ప్రజాభవన్ లో ముఖ్యమంత్రి గారికి పిర్యాదు చేయడం జరిగింది. అనంతరం ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ మాట్లాడుతూ శిఖం భూమిని కబ్జాదారుల నుండి కాపాడాలని ప్రజాభవన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. రమ్మని కుంట చెరువు పై తప్పుడు రిపోర్టులు ఇచ్చిన తహసీల్దార్ నరేందర్, ఆర్ ఐ జీవన్ రెడ్డి పై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చెరువు శిఖం భూమి సర్వే నెంబర్ 300 లో పూర్తి విస్తీర్ణం తీసి హద్దులు నిర్ణయించాలని, శిఖం భూమి పక్కనే ఉన్న పట్టభూమి సర్వే నెంబర్ :301 లో పూర్తి విస్తీర్ణం తీయాలని వారు అమ్ముకోగా ఎంత భూమి మిగిలి ఉన్నదో బయట పెట్టాలని డిమాండ్ చేసారు. ప్రస్తుత స్థానికి తహసీల్దార్ రీసర్వే నిర్వహించి శిఖం భూమిని కాపాడాలని డిమాండ్ చేశారు.

# పర్యావరణాన్ని పరిరక్షించుట ప్రతి ఒక్కరి బాధ్యత

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: సుల్తానాబాద్ యువ సంకల్ప ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత 15 సంవత్సరాలుగా ఉచిత మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేయడం జరుగుతుంది అందులో భాగంగా ఈ సంవత్సరం 16వ సంవత్సరం 1500 మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేయడం జరిగినది ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్ మాట్లాడుతూ గత 15 సంవత్సరాల కిందట మొదలుపెట్టిన ఈ మహా యజ్ఞం ప్రతి సంవత్సరం సుల్తానాబాద్ ప్రాంత ప్రజలకు ఉచిత మట్టి వినాయక విగ్రహాలను ఇవ్వడం జరుగుతుందని ప్రజల్లో ఒక అవగాహన తీసుకురావడం కోసం నా సొంత డబ్బులతోటి ఈ మట్టి వినాయక విగ్రహాలను తెప్పించి ఇక్కడ ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని కాబట్టి ప్రతి ఒక్కరు తమతమ ఇండ్లలో మట్టి



వినాయక విగ్రహాలను పూజించాలని ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులు పొందాలని స్వేచ్ఛ స్వతంత్ర తోటి బతుకుతున్నానన్నారు.




బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి

మాజీ రాష్ట్ర హౌజ్ ఫెడ్ చైర్మన్,
హుస్నాబాద్ నియోజకవర్గం